విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ బుధవారం 13 నవంబర్ 2024 పేజీలు :5 వేల : 2.00


## ఈనెల 16న ఎల్కతుర్తి లో మెగా జాబ్ మేళా


– ఎంపీడీవో విజయ్ కుమార్ ...

ఎల్కతుర్తి నవంబర్ 12( మన వార్త ప్రతినిధి)

ఈనెల 16న ఎల్కతుర్తి రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో "(టామ్ కామ్ కంపెనీ )"20 దేశాలలో పనిచేయుటకు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసు గలవారు ఈ జాబ్ కు అర్హులు. అర్హత కలిగిన వారిని ఎంపిక చేసేందుకు ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. కనుక నిరుద్యోగులు అందరూ తమ అర్హత పత్రాలను పట్టుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## కులగణనపై ప్రధాని మోడీ

# సంచలన వ్యాఖ్యలు



**మన వార్త** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన సోలాపూర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ కొత్త కుట్రను అడ్డుకుంటామని ప్రకటించారు. ఓబీసీలను విభజిస్తేనే కాంగ్రెస్కు ఆక్సిజన్ అని.. అందుకే కుల రాజకీయాలు చేసేందుకు సిద్ధమైందని మండిపడ్డారు. కులగణన పేరుతో కొత్త కుట్రకు తెరలేపారని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే సేఫ్గా ఉంటారని సూచించారు. కాగా, మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేస్తామని కాంగ్రెస్ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విషయం తెలిసిందే. దీనినే అస్త్రంగా చేసుకొని ఎంవీఏ కూటమి నేతలంతా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్లను మరింత పెంచుతామని చెబుతున్నారు. కులగణన అంటే సమాజాన్ని విభజించడం కాదని.. వివిధ వర్గాల వారు మరింత ప్రయోజనం పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని కూటమి నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా.. ఈ మేనిఫెస్టోపై ప్రధాని మోడీ స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కుట్రను బీసీలు గమనించాలని పిలుపునిచ్చారు.

## సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్ అధికారులపై చిన్న చూపు..

# ప్రజలను బతిమిలాడుతూ విధులు



**మన వార్త** ప్రభుత్వం నుండి వచ్చాము. సమగ్ర కుటుంబ సర్వే కోసం మీ వివరాలు నమోదు చేసుకునేందుకు వచ్చాము మేడం. మాకు సహకరించండి.... అంటూ నిజాంపేట్ లో సర్వే సిబ్బంది ప్రజలను బతిమిలాడుతూ విధులు చేపడుతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 31,32 వార్డులలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న సర్వే సిబ్బందిని ప్రజలు అవమానించి పంపుతున్నారు. మంగళవారం నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో సమగ్ర కుటుంబ సర్వే కోసం ఎన్యూమరేటర్ ఓ ఇంటికీ వెళ్లి మేడం కొంచం కుర్చీ ఇస్తారా కూర్చొని మీ వివరాలు రాసుకుంటాం. అని అడగగా ఆమెను ఆ కుటుంబ సభ్యులు కసురుకున్నారు. కుర్చీ లేదు,గిర్చీ లేదు కింద కూసోని రాసుకో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో ఆమె చేసేది లేక నేలపై కూర్చొని కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకుని వచ్చారు. ఇలా కొందరు ప్రజలు సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్ అధికారులపై చిన్న చూపు చూడడంపై సర్వే సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## లంచం డిమాండ్ చేసిన అధికారికి

# నాలుగేళ్లు జైలు



**మన వార్త** లంచం డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు పట్టుబడిన అధికారికి కరీంనగర్ జిల్లా ఏసీబీ కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్ నాలుగేళ్ల జైలు శిక్షతో పాటు రూ.8 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పును వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు అదిలాబాద్ జిల్లా కాసిపేట మండలం ముత్యంపెల్లి గ్రామానికి చెందిన ఐలి సురేందర్ గ్రామంలో ఫెర్టిలైజర్ షాపు నిర్వహిస్తుండగా షాపు నిర్వహణకు ఇబ్బంది కలిగించకుండా ఉండడంతో పాటు ఆఫీషియల్ గా ఫేవర్ చేయడానికి డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ తొగరి పోచయ్య రూ. 4 వేలు డిమాండ్ చేయగా సురేందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. కాగా 2013 సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీన బాధితుడు సురేందర్ పోచయ్య కు లంచం డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు కోర్టులో చార్జి షీటు దాఖలు చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిషోర్ కుమార్ సాక్షులను విచారించారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి నిందితుడు పోచయ్య నేరం చేసినట్లు రుజువు కావడంతో నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 8 వేల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు.

# రైస్ మిల్లర్లకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్




వడ్ల కొనుగోళ్ల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ (ఎస్మా) ప్రయోగించాలని కలెక్టర్లను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాల్లో కావాలనే వడ్లు కొనకపో వడం, ఇన్‌టైంలో ధాన్యం దింపుకోకపోవడం, మిల్లులకు నేరుగా తెచ్చిన వడ్లకు తూకాల్లో కోతలు పెట్టడం, మద్దతు ధర ఇవ్వకపోవడం లాంటి చర్యల తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్తున్న విషయం సీఎం దృష్టికి వచ్చింది. దీంతో సోమవారం అధికారులతో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే సహించేంది లేదని సీఎం హెచ్చరించారు. రైతులను వేధిస్తున్నవాళ్లపై కఠి నంగా వ్యవహరించాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. రాష్ట్రమంతా వడ్ల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తూకం, అన్?లోడింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా చూసుకోవాలని చెప్పారు. గోనె సంచుల కొరత లే కుండా చూడాలని, ధాన్యం ఎప్పటికప్పుడు తరలించేందుకు వాహనాలు రెడీగా పెట్టుకోవాలన్నారు. ఎక్కడైనా జాప్యం జరిగితే అధికారులు, వ్యాపారులదే బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాకు ట్రాఫిక్ ఇక్కట్లకు చెక్




**మన వార్త** ఉమ్మడి వరంగల్ జిల్లాకు హెడ్ క్వార్టర్‌గా ఉండే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ సిటీలో మరో నాలుగు ప్రధాన రోడ్ల వెడల్పునకు అడుగులు పడనున్నాయి. వరంగల్ స్మార్ట్ సిటీకి అనుబంధంగా వందలాది కొత్త కాలనీలు వెలిసిన నేపథ్యంలో గ్రేటర్ వరంగల్‌లో జనాభా, వాహనాలు పెరిగాయి. వరంగల్, హనుమకొండ, కాజీపేటతో కలిపి ట్రైసిటీగా ఉండే నగరానికి ప్రధాన రోడ్డు ఒక్కటే ఉంది. వివిధ కాలనీలు, చుట్టూరా ఉండే విలీన గ్రామాల నుంచి సిటీకి చేరుకునే క్రమంలో ప్రధానమైన ఇంటర్నల్ రోడ్లు ఉన్నా, పెరిగిన రద్దీకి అనుగుణంగా ఇవి అభివృద్ధికి నోచుకోలేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పశ్చిమ నియోజకవర్గంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేలా నాలుగు ప్రధాన రోడ్ల వెడల్పునకు చర్యలు చేపట్టింది. 11 లక్షల జానాభా, 10 లక్షల వెహికల్స్...గ్రేటర్ వరంగల్ పరిధి 407.71 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉండగా, దాదాపు 42 విలీన గ్రామాలతో కలిసి11 లక్షల జనాభా ఉంది. ఉమ్మడి 6 జిల్లాల ప్రజలతోపాటు ఇతర జిల్లాల వారు కూడా నిత్యం గ్రేటర్ సిటీకి వివిధ పనులరీత్యా వచ్చివెళ్తుంటారు. కేవలం వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలోనే 5 లక్షల 73 వేల బైకులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా, మరో 60 శాతం ఇతర వాహనాలు నడుస్తున్నాయి. పొరుగు జిల్లాలైన కరీంనగర్, హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, చత్తీస్‌గఢ్ నుంచి ప్రయాణికులు సిటీకి వస్తుంటారు. వరంగల్, హనుమకొండ, కాజీపేటను కలిపే మెయిన్?రోడ్డు ఒక్కటే ఉంది. దీనికి అనుబంధంగా హంటర్‌రోడ్, కేయూసీ పెద్దమ్మగడ్డ రోడ్డు ఉన్నప్పటికీ, వీటినుంచి హనుమకొండ చౌరస్తాకు చేరుకునే ప్రధాన ఇంటర్నల్ రోడ్లన్నీ 20 నుంచి 30 ఫీట్ల వెడల్పుతో ఉన్నాయి.స్థానిక కాలనీల ప్రయాణికులతో ఆ రోడ్లు సైతం రద్దీగా ఉంటున్నాయి. లీడర్ల మీటింగులు, ర్యాలీలు, ధర్నాలు, ఆందోళనలతో పాటు బతుకమ్మ, దసరా, శివరాత్రి వంటి సమయాల్లో హనుమకొండ చౌరస్తా, వెయ్యిస్తంభాల ఆలయ రోడ్లపై రాకపోకలు బంద్ చేస్తుండగా, లక్షలాది మంది ప్రయాణికులతో పెద్ద ఎత్తున ట్రాఫిక్?జామ్?అవుతుంది. ట్రాఫిక్ డ్యూటీలు చేయలేక పోలీసులు ఇబ్బందులు పడ్తున్నారు. వరంగల్ నగరం పేరుకే స్మార్ట్ సిటీగా ఉన్నా, ఏండ్లుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించడంపై గత ప్రభుత్వం కనీస శ్రద్ధ పెట్టలేదు. వెడల్పు చేసేలా నాలుగు ప్రధాన రోడ్లు..గ్రేటర్ సిటీ హెడ్ క్వార్టర్?గా మధ్యలో ఉండే మెయిన్ రోడ్‌తోపాటు ప్రధాన ఇంటర్నల్ రోడ్లను వెడల్పు, అభివృద్ధి చేయనున్నారు. ప్రధానంగా ట్రాఫిక్‌తో బిజీగా ఉండే వరంగల్ ఎంజీఎం జంక్షన్ నుంచి హనుమకొండ చౌరస్తా మీదుగా పోలీస్ హెడ్?క్వార్టర్స్ వరకు మెయిన్ రోడ్డును మరింత విస్తరించనున్నారు.ప్రధాన ఇంటర్నల్ రోడ్లుగా ఉన్న హనుమకొండ బస్టాండ్ నుంచి మచిలీ బజార్, వెయ్యిస్తంభాల గుడి వెనక వైపు నుంచి అలంకార్ జంక్షన్ రోడ్డు వరకు, హనుమకొండ కాంగ్రెస్ భవన్ నుంచి బుద్ధభవన్ మీదుగా కేయూసీ 100 ఫీట్లకు చేరుకునే రోడ్డు, అంబేద్కర్ జంక్షన్ నుంచి ఓల్డ్ బస్ డిపో, సుమంగళి ఫంక్షన్ హాల్, బాలయ్య హొటల్ మీదుగా వడ్డెపల్లి చర్చి మీదుగా ఉనికిచర్ల రింగురోడ్డుకు సాఫీగా వెళ్లేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రాష్ట్రప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో

# పూర్తిగా విఫలమైంది



–రుణమాఫీ తో పాటు బోనస్ కావాలి...
–కలెక్టర్ కు వినతిపత్రం అందజేత...
–మాజీ మంత్రి హరీష్ రావు...

జగిత్యాల ,నవంబర్ 12 (మనవార్త ప్రతినిధి సాకేత) సీఎం అయిన తర్వాత రేవంత్ రెడ్డి రైతుల పట్ల బాధ్యత మర్చిపోయారని, రైతుల సమస్యలను లెక్కచేయడం లేదని హరీష్ రావు పేర్కొన్నారు. పదకొండు నెలల కాలంలో రైతుల సమస్యలు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని దాంతో రైతన్నలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అలాంటి రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పాదయాత్ర అనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్లో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్ రావు ర్యాలీగా వెళ్లి కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేసి 500 బోనస్ ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో పూర్తిగా విఫలమైందని ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వలేదని విమర్శించారు.

## బాలల, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. నవంబర్ 12. (మన వార్త ప్రతినిధి) :** బాలల, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని వెూనప్ప గుట్ట లో నూతనంగా నిర్మించిన భరోసా కేంద్రం తో పాటు షీ టీం భవనాన్ని ఎమ్మెల్యే , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల, మహిళల రక్షణకు ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ జిల్లా ఎస్పి డి జానకి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, , టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ సిటీజన్స్ ఫోరం సభ్యులు జగపతి రావు, మద్ది యాదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్, మోయిాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో 21 రకాల వైకల్యాలు గుర్తించాలని వినతి



**జహీరాబాద్, నవంబర్ 12 (మన వార్త):** సమగ్ర సర్వే పత్రంలో 21 రకాల వైకళ్యాలను గుర్తిస్తూ ముద్రించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొనింటి నర్సింలు డిమాండ్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వైశాల్యలకు చోటు లేదని, వైకల్య రకాల లేకుండా ముద్రించిన సర్వే పత్రాన్ని మార్చాలని జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. మెయిల్, వాట్సాప్ ద్వారా వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి శైలజ కు వినతి పత్రం పంపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21రకాల వైశాల్యలను గుర్తించిందని, సర్వే పత్రంలోని కాలామ్ 13 లో కోడ్, షెడ్యూల్ నింపడానికి సూచనల పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చినా, హ్యాండ్ బుక్కులో వికలాంగుల వివరాలు సమగ్రంగా లేవన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వైశాల్యలను గుర్తించకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేసిందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పట్ల వివక్షత చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వినతి పత్రంలో అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాజ్ కుమార్, ఆశ్వక్ తదితరులు ఉన్నారు.

## వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్



**-ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల, నవంబర్ 12 ( మన వార్తా ప్రతినిధి సాకేత)** ధర్మారం మండలంలోని ఎర్ర గుంటపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు మరియు మండల నాయకులతో కలిసి మంగళవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కోనుగోలు కేంద్రానికి సంబంధించి స్థలం లేదని నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించడం జరిగిందని, ప్రభుత్వ నియమ, నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు జరిగే విధంగా చూడాలని,ఎటువంటి ఇబ్బందీ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని,మార్కెటింగ్ అధికారులు,మార్కెట్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలనీ, రైతులకు ఇప్పటికే సుమారు 85 శాతం రుణమాఫీ అయ్యింది మిగతా 15 శాతం మంది రైతులకు రుణ మాఫీ చేస్తుంది. వర్తించని రైతులకు రుణమాఫీ జరిగేలా చూసే బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు

## సిపిఎం సానుభూతిపరుడు వీర్లరామకృష్ణ గారి కుమారుడు వీర్ల శీను మృతి



**-దేహానికి నివాళులర్పించిన మండల నాయకులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 12( మనవార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో వీర్ల రామకృష్ణ కుమారుడు అనారోగ్య కారణంగా వీర్ల శ్రీను ఈరోజు మృతి చెందారు మరణ వార్త తెలుసుకొని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య గారు సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ గారు డాక్టర్ ఆర్ఎంపి సాంబ టీజేఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు కత్తి బాలకృష్ణ సుధీర్ కుమార్ రాజు నరసింహారావు తదితరులు పాల్గొని నివాళులర్పించినారులి

## పట్టణవాసులు బేసన్ పిండితో బేజారు



**నవంబర్ 12 మన వార్త ప్రతినిధి**
ఆకాశానికంటిన ధరలతో రెచ్చిపోతున్న కల్తీదారులు. రోజురోజుకు నిత్యవసర సరుకులధరలు ఆకాశాన్ని చేరుతుండడంతో కల్తీ రాయుళు వారి చేతివాటం చూపుతున్నారు. వ్యాపార రంగంలో మార్వాడీలు చక్రం తిప్పుతుండటంతో హిందుస్థాన్ లీవర్, పెద్ద పెద్ద కంపెనీలకు సంబంధించిన ఎలక్ట్రికల్ దాదాపు అన్ని డూప్లికేట్ వస్తువులు హైదరాబాదులో తయారుచేసి వివిధ పట్టణాలకు పల్లెలకు విక్రయిస్తున్నారు. అదేవిధంగా భూమిపై ఒకరిని పోలికతో ఏడు మంది ఉంటారని నానుడి. కాగా అదేవిధంగా మనం తినే వస్తువులలో భగవంతుని సృష్టిలో మిరియాలలో బొప్పాయి గింజలు, సాజీర లో సోంపు, వివిధ సుగంధ విలువైన ద్రవ్యాలను ఎంచుకొని కల్తీ కి పాల్పడుతున్నారు. అదేవిధంగా చనిగపప్పు నూటికి చేరడంతో అదే పోలికలతో ఉన్న 50 రూపాయల విలువగల బఠానీ పప్పును కలిపి మర ఆడించి విక్రయిస్తున్నారు. కిరాణా షాపు యజమానులు సందట్లో సడే మీయగా రెండింతల లాభం రావడంతో అక్రమార్జనకు తెరలేపుతున్నారు. మొత్తం మీద పట్టణవాసులు బేసన్ పిండితో బేజారు అవుతున్నారు. బటానిపప్పుతో వాత, పిత్త, కీళ్ల , మోకాళ్ళ నొప్పులు మొదలగు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, అసలే సీజన్ వ్యాధులతో బాధపడుతున్న పట్టణవాసులు బేసన్ పిండితో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

## మహిళ అంటే అబల కాదు సబల ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. నవంబర్ 12. (మన వార్త ప్రతినిధి) :** మహిళ అంటే అబల కాదు సబల అని నిరూపించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని మహబూబ్ నగర్ ఫస్ట్ లో కంప్యూటర్, టైలరింగ్ మరియు బ్యూటీషన్ కోర్సులకు 240 మంది విద్యార్థులతో శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే ని అభినందించారు అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఒక మంచి ఉద్దేశం తో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ ఫస్ట్ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. జనాభా లో సగభాగం ఉన్న మహిళలకు మంచి భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే పడుతున్న తపన చాలా సంతోషాన్ని కలిగించిందని, ఇక్కడ శిక్షణ పొందేందుకు వచ్చే ప్రతి ఒక్కరూ అభివృద్ధి లోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలోని 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గా మార్చుతున్నామని, ఈ మధ్యనే మహబూబ్ నగర్ లో ఎటిసి సెంటర్ కు శంకుస్థాపన చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతకు ముందు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ సంస్థ సహకారంతో మూడు ట్రేడ్ లలో మొత్తం 240 మందికి. మూడు నెలల పాటు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులను ఇవ్వడం జరుగుతుందని,రాబోయే 10 సంవత్సరాల కాలంలో 20 వేల మందికి నైపుణ్య శిక్షణ అందించే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. మహిళలు, యువత కు ఆర్థిక పరిస్థితి సహకరించక మధ్యలోనే చదువు ఆపిన వారికి ఒక గొప్ప అవకాశం కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు , వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడే విధంగా మేము నిష్ణాతులైన శిక్షకుల చేత శిక్షణ ఇప్పిస్తామని ఆయన చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం నుంచి కూడా సహాయం ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. మూడు నెలలు ఒక దీక్ష చేపట్టినట్లు శిక్షణ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బుద్దారం సుధాకర్ రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న రిప్పల స్వామి ముదిరాజ్




**గజ్వేల్ నవంబర్ 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని రిప్పల స్వామి ముదిరాజ్ అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా చెగుంట మండలం కర్నంపల్లి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు, ముద్దపూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రిప్పల స్వామి ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని కర్న%శీ% పల్లి ఎల్లమ్మ తల్లి ఎంతో మహిమలు గల తల్లి అని అమ్మను దర్శించుకుని పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని అమ్మవారిని దర్శించుకుని అందరిని చల్లంగా చూడాలని వేడుకోవడం జరిగిందని అన్నారు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చి అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకోవడం జరిగిందని అన్నారు.

## జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులపై దాడి సిగ్గుచేటు



**-నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి..**
**-ఉద్యోగులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి..**

**గజ్వేల్ నవంబర్ 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** పేదల సంక్షేమమే లక్ష్యంగా సేవలందిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, రెవిన్యూ సిబ్బందిపై దాడులు సిగ్గుచేటని, అయితే లగ్ చర్ల సంఘటనలో దాడి చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ లో మంగళవారం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. కొడంగల్ అభివృద్ధి అథారిటీ అధికారి, తహసిల్దార్ తదితరులపై దాడి చేయడం, వాహనాలు ధ్వంసం చేయడం ఎంత మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనల పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించి నిందితులను కఠినంగా శిక్షిస్తేనే అధికారులు స్వేచ్ఛగా సేవలందిస్తారని, పనిచేయగలుగుతారని స్పష్టం చేశారు. ప్రత్యేక రక్షణ కలిగిన జిల్లా కలెక్టర్, పోలీసు సిబ్బందితో వెళ్లిన ఇతర అధికారులపై విచక్షణారహితంగా దాడులు జరిపి భయభ్రాంతులకు గురి చేసిన వారిని వదిలిపెట్టొద్దని, ఏకంగా కలెక్టర్ పైనే దాడి జరగగా, మరి సాదారణ ఉద్యోగి పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం చేయాలంటేనే పరిస్థితి అధ్వానంగా మారిందని, మరోవైపు భయమేస్తోందని అన్నారు. రాజకీయ ప్రేరేపిత చర్యలతోనే ఉన్నతాధికారులపై దాడి జరిగినట్లు భావిస్తు%శీ%డగా, తాము ప్రజలు, ప్రభుత్వ%శీ%, నాయకులకెవరికి వ్యతిరేకం కాదని తెలిపారు. విధి నిర్వహణలో రాత్రనక, పగలనక ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పనిచేస్తున్న ఉద్యోగులను వేధించడం, ఇబ్బందులకు గురిచేయడం, దాడులు చేయడం తగదని, మరీ మహిళా ఉద్యోగుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని, నిన్న జరిగిన సంఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు రాజశేఖర రెడ్డి, భరత్, బిలాల్, శ్రవణ్, కృష్ణ, శ్రీధర్, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుల గణన సర్వేకి ప్రజలంతా సహకరించాలి...




**-25వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్ర శేఖర్...**

**హుజుర్నగర్, నవంబర్ 12 (మనవార్త )** రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సీతారాం నగర్ 25వ వార్డులో జరుగుతున్న కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఎటువంటి అపనమ్మకాలు పెట్టుకోకుండా సహకరించాలని,ప్రజల్లో చైతన్యం కలిగించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఏఐసీసి అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపడుతున్నామని, ఈ కులగణన దేశానికే రోల్ మోడల్ గా నిలవనున్నదని, ప్రతిపక్షాలు అడ్డుపడకుండా సహకరించాలని, ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వేను మొదలుపెట్టిందని, సర్వే విషయంలో ఎటువంటి అపోహలకు తావివ్వకుండా, ప్రజలు నిజాలు నిర్భయంగా తెలియజేయాలని, సర్వే ఎటువంటి కుటుంబాలకు సంబంధించిన ఏ విషయాలను కూడా ఇతరులకు బహిర్గతం చేయమని, చాలా పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కులగణన అధికారులు బండ్ల.అన్నపూర్ణ, మేరి లక్ష్మయ్య, రాయిరాల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్స్ వెంకన్న, తోటఉపేందర్ దగ్గుబాటి రమేష్ , కాలని వాసులు జక్కుల వెంకట్రావు,కటారి వెంకన్న,పండగ బాలకృష్ణ,చక్రాల బోస్,కటారి నాగ రాజు,సోమనబోయిన శంభు లింగం తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ సేవా సమాజం వారి ఆధ్వర్యంలో సహస్ర కోటి దీపోత్సవం



**హుజుర్నగర్, నవంబర్12 (మనవార్త )** కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు కనకదుర్గ సేవా సమాజం వారి పర్యవేక్షణలో సహస్ర దీపాలంకరణ. కోటి దీపోత్సవం. శ్రీ కనకదుర్గ అమ్మవారి పడిపూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాదుని నరసింహ చార్యులు గారిచే అశేష మహిళా భక్తజన వాహినిచె ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా అన్నమయ్య భజన మండలి వారిచే భజన సంకీర్తన మెట్ల పూజ పాటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కనకదుర్గ సేవా సమాజం పెద్దలు బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి దంపతులు అమ్మవారి పడిపూజ నిర్వాహకులు కొట్టు రాము జ్యోతి దంపతులు. కోటి దీపోత్సవ నిర్వాహకులు గనిపి శెట్టి సత్యనారాయణ సీతా దంపతులు. సహస్ర దీపాల అలంకరణ నిర్వాకులు ఆకుల గిరి వాణి దంపతులు. అన్నమయ్య భజన మండలి చప్పిడి బిక్షం ఆకుల రాము రజిని దామెర అనంతలక్ష్మి వెన్న పద్మ ఉప్పల బద్రీనాథ్ పెద్ది పుష్ప పెద్దలు కొట్టు బాబు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**సైదాపూర్ నవంబర్ 12(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్సై వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని ఎక్లాస్ పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్ రహిత తెలంగాణ నినాదంతో మాదకద్రవ్యాలు, చెడు అలవాట్లు వాటి దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో యువత చెడువైపు వేగవంతంగా మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులై తమ జీవితాల్ని కోల్పోతున్నారని, కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, తాత్కాలిక ఆనందం క్షణికమైన ఒత్తిడి నుండి తట్టుకోవడానికి డ్రగ్స్ ను ఆసరా చేసుకుంటున్నారని అది చాలా బాధాకరమని, విచారం వ్యక్తం చేశారు. గంజాయి, కల్తీకల్లు, గుట్కా, అంబర్ లాంటి పాన్ మసాలాలు, ధూమపానం, హెరాయిన్ లాంటి మాదక ద్రవ్యాలు అన్నింటికీ దూరంగా ఉండాలని ఆయన చెప్పారు . మాదకద్రవ్యాలు ఎవరైనా అమ్మినా, ఉపయోగించినా చట్టారీత్యా నేరమని పేర్కొన్నారు. అలాంటి సందర్భాలు ఎవరి దృష్టి కైనా వస్తే 1908 కి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ సర్వీస్ వాలంటీర్ రమేష్ మాట్లాడుతూ పిల్లల హక్కులు రక్షించబడాలని, పిల్లలపై సోషల్ మీడియా సెల్ ఫోన్ ల ప్రభావం అధికంగా ఉందని, చెడు వైపు యువత వెళ్లవద్దని సూచించారు .మంగళవారం రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టా రవీంద్ర చారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప, ఉపాధ్యాయ బృందం సంపత్ రెడ్డి, మధు కుమార్, స్వామి, మునీశ్వరి, వేణుగోపాల శర్మ, జహూర్, సిఆర్పి రమేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మూత పడిన ఏటిఎంలు..



**-బ్యాంక్ ఖాతాదారులకు కరెన్సీ కష్టాలు...**

**హుజూర్ నగర్లో, నవంబర్ 12 (మనవార్త )** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో బ్యాంకు ఏటిఎం లు మూతపడ్డయి నగదు లావాదేవీలు నిలిచిన ఘటన ఎదురయింది. వెక్కిరిస్తున్న ఏటీఎంలు బ్యాంకుల పని తీరుపట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న బ్యాంకు కస్టమర్లు. ఖాతాదారుల అకౌంట్లో మినిమం బాలన్స్ లేకుంటే జరిమానా విధించే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటిఎం ల పనితీరు గురించి పట్టించుకున్న దాఖాలనే లేదు దీన్ని అదునుగా చేసుకొని బ్యాంకులు కస్టమర్లను నానా ఇబ్బందులు పెడుతున్నాయని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి సందర్భాలు ఎదురవకుండా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గోమాత కు సీమంతం



**గజ్వేల్ నవంబర్ 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**గజ్వేల్ పట్టణ కేంద్రంలోని రామాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ అధ్యక్షతన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గోమాతకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, వాసవి క్లబ్ యూత్ ప్రెసిడెంట్ సిద్దిపేట, అర్వపల్లి హరికిరణ్, పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం శుద్ధ ఏకాదశి రోజున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత పారాయణ కార్యక్రమము, గోమాతకు శ్రీమంతం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగిందని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ సభ్యులను అభినందనలు తెలిపారు. ఆ కన్యకా పరమేశ్వరి అమ్మవారి,గోమాత ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని వారు కోరారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోమాత శ్రీమంతం మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాయకులు తడక లింగం, సిద్ది బిక్షపతి, ఏర్రం శ్రీనివాస్ అయిత సత్యనారాయణ,గంగిశెట్టి వెంకటేశం, సిద్ది నవీన్, ఉమేష్ , ప్రశాంత్, వెంకటేశం, సత్యనారాయణ, శంకర్, కాశినాథ్, లత, నాగమణి, శారదా, లక్ష్మి, వాసవి, ఆర్యవైశ్య నాయకులు మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేములవాడలో మూడు రోజులపాటు కటింగ్ షాపులు బంద్..




**వేములవాడ, నవంబర్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో మూడు రోజులపాటు కటింగ్ షాపులను మూసివేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కులస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మంగలి కులానికి చెందిన వ్యక్తి కాకుండా, వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఈ నిరసన కార్యక్రమాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు కులస్తులు తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని, లేనియెడల న్యాయం జరిగే నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. నాయి బ్రాహ్మణ వర్కింగ్ ప్రెసిడెంట్.అధ్యక్షుడు. గుంజపడుగు హరిప్రసాద్ డిస్టిక్ అధ్యక్షులు. చింతకుంట వెంకటేశం. జిల్లా కార్యదర్శి. అవధూత గంగారం జిల్లా టెన్త్ ప్రెసిడెంట్ . సమ్మెట శ్రీనివాస్. అధ్యక్షులు గడ్డం నవీన్,ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శి గంగిపల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృతా అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం తిరుపతి, కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్,గంగిపల్లి రవి, ఇన్నారం మహేష్, గడ్డం రాజు, వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్, తంగడిపల్లి భూమేష్, తంగదపెల్లి శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్ తదితరులున్నారు.

## ఈనెల 16న కలెక్టర్ ఆఫీసుల ముట్టడికి సిద్ధం అంటున్న రాష్ట్ర బీసీ సంఘం నాయకులు



**జగిత్యాల, నవంబర్ 12 (మనవార్త ప్రతినిధి సాకేత)**ఈ రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఈ నెల16 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు కళాశాలలను బహిష్కరించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ ఆఫీసులలో, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడిస్తారని తెలుపుతూ హెచ్చరికను చేయడం జరిగింది. మరియు ఫీజుల బకాయిలు 4000 కోట్లు, పెరిగిన నిత్యావసరాల వస్తువుల ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్షిప్ ని 5,500 నుంచి 20 వేలకు పెంచుతూ తక్షణమే ఆ యొక్క డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు స్కాలర్షిప్లకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే ఇవ్వాలి, మరియు రాష్ట్రంలోని గురుకులాలు అభివృద్ధి చేయాలి.విద్యార్థులకు రావాల్సిన 7,850 కోట్ల బకాయిలను విడుదల చేసి గురుకుల పాఠశాలలలో పిల్లలు చచ్చిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం .ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల పిల్లలు చచ్చిపోతే ఇలానే మౌనంగా ఉంటారా అని ధ్వజమెత్తారు.రాష్ట్రంలోని 14 .50 లక్షల మంది విద్యార్థుల స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్మెంట్ వెంటనే చెల్లించాలని, లేకుంటే ఈ నెల 16న రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు చేపడతారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బి.సి సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులగనన సామాజిక సర్వేలో పాల్గొన్న ఆర్డీవో



**హుజూర్ నగర్ నవంబర్ 12 (మన వార్త)** సామాజిక సాధికారత కోసం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 25వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రజాక్ బాబా ఇంటి వివరాల సేకరణతో ఇన్విజిలేటర్ అన్నపూర్ణ మంగళవారం ఇంటింటి సర్వేలో కుటుంబాల వివరాలను సర్వేచేశారు ఈ సర్వేలో హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, కుటుంబ వివరాలు అడిగి స్వయంగా ఎంట్రీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో నాగార్జున రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఏఎన్ఎం ల అభినందన



**జగిత్యాల, నవంబర్ 12 ( మన వార్త ప్రతినిధి సాకేత)** నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ప్రమోద్ కుమార్ కు సంబంధిత శాఖ సిబ్బంది అభినందించారు.జగిత్యాల కార్యలయంలో మంగళవారం సెకండ్ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిమ తో కలిసి ఏ ఎన్ఎంలు సాధుల వసంత, మాదేశీ శిరీషా, శైలజ, జయప్రదలు డి ఎం హెచ్ ఓ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరజీవి తోకల కొమురారెడ్డి వీర మరణాన్ని స్ఫూర్తిగా తీసుకుందాంలి



**-మేతె లింగారెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు..**

**హన్మకొండ జిల్లా నవంబర్12(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):**హసన్ పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో మంగళవారం రోజు తోకల హంసరెడ్డి ఆధ్వర్యంలో తోకల కొమురారెడ్డి 49 వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి మాట్లాడుతూ దేశంలో సమ సమాజ వ్యవస్థ ఏర్పడాలని, భూస్వామ్య వ్యవస్థ అంతం కావాలని రైతు రాజ్యం రావాలని నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్న సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై 1960లో సిపిఐ పార్టీలో చేరి హన్మకొండ తాలూకా లో పాలేరుల ,రైతాంగ సమస్యలపై బంజరు భూములు పంచాలని ఎల్లాపూర్ నివాసి అయిన కామ్రేడ్ పాడి మల్లారెడ్డి తో కలిసి ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తున్న సమయంలో నాటి కాంగ్రెస్ గుండాల చేతిలో1979 లో హత్యకు గురి కావడం జరిగిందని మోతె లింగారెడ్డి తెలిపారు. మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ తోకల కొమరా రెడ్డి ప్రాణ త్యాగం నేటి కార్మిక వర్గానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. 49 సంవత్సరాలుగా కామ్రేడ్ కొమరారెడ్డి వర్ధంతి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తోకల కొమరారెడ్డి కుమారుడు హంస రెడ్డి శాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తోకల హంసరెడ్డి, కొమురా రెడ్డి మనుమడు కార్తీక్ రెడ్డి గజమాల వేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, నిమ్మర కొమ్ముల గోపాలరావు, గోపరాజు అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పై కూలిన ధాన్యం బస్తాలు...



**-తప్పిన పెను ప్రమాదం..**


**శంకరపట్నం:నవంబర్ 12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎదురుగా మంగళవారం ధాన్యం బస్తాలు రోడ్డుపై కూలిపోయాయి.మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యాన్ని విక్రయించాడు, కన్నాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం బస్తాల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ కేశవపట్నం శివారులోని రైస్ మిల్లుకు వెళుతుండగా పోలీస్ స్టేషన్ ఎదురుగా ట్రాక్టర్లోని ధాన్యం బస్తాలు కూలి రోడ్డుపై పడ్డాయి. పాత సంచులలో ధాన్యం పోసి తూకం వేయడంతో రోడ్డు మీద పడ్డ దాన్యం బస్తాలు చిరిగిపోయాయి.రోడంత ధాన్యం చెల్లాచెదురుగా పడిపోవడంతో సదరు రైతు కుటుంబం వచ్చి ధాన్యాన్ని సంచుల్లో పోసి మళ్లీ ట్రాక్టర్లో వేసుకొని మిల్లుకు తరలించారు.కాగా దాన్యం బస్తాలు కూలిన సమయంలో వాహనాలు వరంగల్ వైపు నెమ్మదిగా వెళ్లుచుండటంతో ప్రమాదం తప్పింది. మండలంలోని ముత్తారం గ్రామంలో కన్నాపూర్ గ్రామానికి చెందిన మరో ట్రాక్టర్ కేశవపట్నం రైస్ మిల్లుకు వస్తుండగా ముత్తారం శివారులో రోడ్డుపై దాన్యం బస్తాలు కూలిపోయాయి.

## సిపిఆర్ పై అవగాహన...



**గంభీరావుపేట నవంబర్ 12 మన వార్త ప్రతినిధి** కేంద్రంలో రోడ్డు భద్రత మరియు విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో సి పి ఆర్ పై అవగాహన సదస్సు మంగళవారం రోజున రోడ్డు భద్రత మరియు విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మరియు ఎస్సై జై శివకుమార్ వారు ప్రథమ చికిత్స, రోడ్డు ప్రమాదాలు, గుండెపోటుకు సంబంధించిన సి పి ఆర్ పై అవగాహన సదస్సులు వివిధ గ్రామాలలో , లింగన్నపేట, కొత్తపల్లి,లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజలకు పలు సూచనలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ఓ రమేష్ , ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి మరియు వైద్య సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మణుగూరులో ప్రభుత్వ అధికారులను కలిసిన డి సి ఎం ఎస్. చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 12 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరులో డి సి ఎం ఎస్. ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంసందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్.చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా కొత్వాలమణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో.శ్రీనివాసరావు, ఎం పి ఓ. వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్వాల ను అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో .కొత్వాల వెంట పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

### మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో

## భరోసా మరియు షీ టీం కేంద్రాల నూతన భవన ప్రారంభోత్సవంలి



**మహబూబ్ నగర్. నవంబర్ 12. (మన వార్త ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయ అనుసారం తెలంగాణ పోలీస్ మహిళా విభాగం నేతృత్వంలో అన్ని జిల్లా కేంద్రాలలో భరోసా కేంద్రాలను విస్తరించాలనే నిబద్ధతతో ముందుకు సాగుతూ, తెలంగాణ రాష్ట్ర పోలీసు మహిళా భద్రతా విభాగం ఈ రోజు (12 నవంబర్ 2024) 02 కొత్త భరోసా కేంద్రాలను ప్రారంభించింది. శిఖా గోయల్, ఐపిఎస్, డిజిపి మహిళా బద్రత విభాగం, రేమా రాజేశ్వరి, ఐపిఎస్, డి.ఐ.జి మహిళా బద్రత విభాగం మరియు అశోక్ కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, మహిళా బద్రత విభాగం వారి ఆధ్వర్యంలో ఇట్టి భరోసా మరియు షీ టీం కేంద్రాలను నిరంతర పర్యవేక్షణలో నిర్వహిస్తారు.మహబూబ్ నగర్ పట్టణంలో మోనప్ప గుట్ట లో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్ భవనానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నా రెడ్డి స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, స్థానిక పార్లమెంటు సభ్యులు డి కె అరుణ, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి.జానకి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం నేతృత్వంలోని భరోసా కేంద్రాలు, మహిళలు మరియు పిల్లలపై నేరాల బాధితులకు అంకితమైన సింగిల్ విండో సపోర్ట్ సెంటర్ల ద్వారా సహాయం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్న వ్యూహాన్ని ప్రతిబింబిస్తాయి. ప్రాణాలతో బయటపడిన వారికి అందించే సేవలలో కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సహాయం, పునరావాసం మరియు ఇతర అవసరమైన సేవలు అందుబాటులో ఉన్నాయి. భరోసా కేంద్రాల విస్తరణ బాధితుల కేంద్రీకృత సేవలను మెరుగుపరచడం మరియు మహిళలు మరియు పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడం పట్ల తెలంగాణ రాష్ట్ర పోలీసుల యొక్క దృఢమైన అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ప్రతి కేంద్రంలో సమగ్ర సహాయం కోసం ఒక మహిళా పోలీసు అధికారి మరియు వైద్య అధికారి ఉంటారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఇట్టి భరోసా కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన సత్వర న్యాయం సహాయం అందించడం జరుగుతుందని, తెలంగాణ పోలీసులు భరోసా కేంద్రాల పరిధిని విస్తరింపజేస్తున్నందున, చురుకైన చర్యల ద్వారా రాష్ట్రంలో మహిళలు మరియు పిల్లల భద్రతను పెంపొందించడానికి మహిళా భద్రతా విభాగం యొక్క అంకితభావాన్ని కొనియాడారు.

## పేదవాడికి అండ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**నవంబర్ 12 మన వార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలోఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన మీరిగిరి నారాయణ తండ్రి పేరు జంగయ్యఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ఇప్పించడం జరిగిందినిరుపేద కుటుంబానికి చెందిన మీరిగిరి నారాయణ కుటుంబ సభ్యులుఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట రెడ్డి. మాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. ఎలమందరెడ్డి. చిట్టిల యాదయ్య. గ్రామ అధ్యక్షుడు యాదయ్య. జంగయ్య. విజయ్. తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి...




**-స్పెషల్ ఆఫీసర్ నాగ ఐలేశ్వర్...**

**జమ్మికుంట, నవంబర్ 12( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే సమగ్ర కుటుంబ సర్వే ను మున్సిపల్ అధికారులు,ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సి ఎల్ ఆర్పిలు, అర్పీలు సర్వేలో భాగంగా పట్టణంలోని వార్డులలో ఇంటింటా తిరుగుతూ సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేను మంగళవారం స్పెషల్ ఆఫీసర్ నాగ ఐలేశ్వర్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ నాగ ఐలేశ్వర్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ లు మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు ఫారంలో తప్పిదాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలన్నారు. సర్వే నిర్వహిస్తున్న అధికారులు విధిగా రోజు వారిగా 1200 ఇండ్లు చేయాలని, సోమవార%శీ% 30 వార్డులలో 1008 ఇండ్లు సర్వే చేసారని,మంగళవారం 1090 ఇండ్లు సర్వే చేయగా మొత్తం 3,005 అయ్యాయని, మిగితావి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలనీ సూచించారు. సర్వేలో ఎలాంటి తప్పిదాలు లేకుండ సర్వే పూర్తి చేయాలనీ, ఫారం లో జిల్లా, మండల, మునిసిపల్ కోడ్ లు నమోదు చేస్తూ,ఎటువంటి సందేహాలు ఉన్న మీ సూపర్ వైజర్లతో అడిగి తెలుసుకొని రాయాలని, ఇష్టానుసారంగా రాయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు మేనేజర్ జి రాజిరెడ్డి, టి పి ఓ శ్రీధర్, టి పి ఎస్ ప్రదీప్ కుమార్ , అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణిల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్ పర్సన్ నీ మర్యాద పూర్వక కలిసిన భూపతి అశోక్...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 12 ( మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం భూపతి అశోక్ మాల మహానాడు కాంగ్రెస్ పార్టీ జరిగిన వంటి కార్యక్రమంలో మెయిన్ హెడ్ ఆఫీస్ లో గల ఎస్సీ ఎస్టీ లైజర్ సెల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా. ఎస్సీ. ఎస్టి. కమిషన్ చైర్పర్సన్ బక్కి వెంకటయ్య.ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు మర్యాదపూర్వకంగా వారిని కలిసి స్వాగతం పలకడం జరిగింది చైర్ పర్సన్ మాట్లాడుతూ మంచి పనికి మంచి ఆలోచనకి ఎప్పుడు నా సహకారం ఉంటుందని చెప్పడం జరిగింది ఎస్సీ. ఎస్టీ. కమిషన్ చైర్ పర్సన్ బక్కి వెంకటయ్య .కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఐదువేల ఆర్థిక సహాయం...



**లక్షెట్టిపేట, నవంబర్ 12( మన వార్త రిపోర్టర్ మధు చారి)**

శ్రీ శివ సాయి సేవాసమితి లక్షెట్టిపేట వారి ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఐదువేల ఆర్థిక సహాయం.పవన్ గౌడ్ 25 సంవత్సరాలు కొద్ది రోజుల క్రితం బైక్ పై వెళుతుండగా కార్ ఢీకొడం వల్ల ఆక్సిడెంట్ జరిగి తలకు బలమైన గాయాలు అయినవి ఇట్టి విషయాన్ని శ్రీ శివ సాయి సేవా సమితి అధ్యక్షులు పాటిబండ్ల ప్రసన్న శ్రీరామమూర్తి వారి దృష్టికి రావడంతో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఖర్చులకోసం 5000 రూపాయలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పవన్ గౌడ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో అండగా నిలిచిన శ్రీ శివ సాయి సేవా సమితి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ సాయి సేవా సమితి సభ్యులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా గజ్వేల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి




**-పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు..**

**గజ్వేల్ నవంబర్ 12, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఈ సందర్భంగా గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి సర్వేస్ కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో సంబంధిత సీఐలు మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలని తెలిపారు. కేడీలు బీసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు, సైదా, ముత్యంరాజు, ఎస్ఐలు యాదవ రెడ్డి, శంకర్, మరియు గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ పట్టణ సిపిఎం పార్టీ నూతన కార్యదర్శి గా పల్లె వెంకట్ రెడ్డి



**-నూతన కార్యదర్శిని ఘనంగా సన్మానించిన సుతారి శ్రీనివాసరావు...**

**హుజూర్ నగర్ నవంబర్ 12 (మనవార్త)**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన పల్లె వెంకటరెడ్డికి సుతారి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు.రైతు కుటుంబంలో జన్మించి సిపిఎం పార్టీలో అంచలంచలుగా సామాన్య కార్యకర్త నుండి జిల్లా కమిటి సభ్యుడి స్థాయికి ఎదిగి హుజూర్ నగర్ పట్టణ పార్టీకి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పల్లె వెంకటరెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు పట్టణ సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు రేపాకుల మురళితో కలిసి మంగళవారం గజమాల శాలవతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## వందేళ్ళ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 12 (మన వార్తా ప్రతినిధి)**

జహీరాబాద్ భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా నిర్వహించిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఈరోజు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఈరోజు నిత్యవసర ధరలు పెరిగిన,పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన, కార్మికులకు కష్టం కలిగిన ఈరోజు వారి తరపున నిలబడే పోరాడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అదేవిధంగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కావాలని గాని, రేషన్ కార్డుల కోసం గానీ పింఛన్ల కోసం గానీ రైతు భరోసా కోసం గానీ రైతు రుణమాఫీ కోసం గాని గొంతు విప్పి ప్రశించగలిగే ది మాట్లాడేది ఎర్రజెండా నాయకులేనని వారు గుర్తు చేశారు, ఆ ఎర్రజెండా నిరంతరం వర్ధిల్లాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన జరపాలని ఇంటింటికి సిపిఐ ప్రచారాన్ని నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమాలను ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సీనియర్ కామ్రేడ్స్ ను సన్మానించాలని వారు ఈ సందర్భంగా వారు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ప్రకాష్ రావు, జహీరాబాద్ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్, జహీరాబాద్ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రి శ్రీమన్, డివిజన్ కార్యదర్శి నర్సింహులు, నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి ఆనంద్, కైలాసంగం జిల్లా అధ్యక్షురాలు రూబీన, మహిళా నాయకురాలు పూజ,పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్..



**జమ్మికుంట, నవంబర్ 12( మన వార్త ప్రతినిధి):**

అభివృద్ధి పనులలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద మురికీ కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ పరిధిలోని ముప్పై వార్డులలో మిగిలిన పనులను చేపడుతున్నట్లు తెలిపారు.పట్టణ అభివృద్ధి తన లక్ష్యమని అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు రాజ్ కుమార్,నాయకులు దిలీప్, డాక్టర్ రాజేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ...



**వేములవాడ, నవంబర్ 12 ( మన వార్త ప్రతినిధి)**

వేములవాడ ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముఖ్య కూడళ్లలో వాహనాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై నడుపుతున్న వాహనాలు ప్రతి ఒక్కరు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని అనుకోని ప్రమాదం ఎదురైతే హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదం నుండి కొంతమేర ఉపశమనం పొందవచ్చు అని అన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద దివ్యాంగుడికి ఆర్థికసాయం అందజేత



**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**కరీంనగర్ నవంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

కరీంనగర్ ప్రభుత్వ వికలాంగుల వృద్ధుల ఆశ్రమంలో ఉండే దివ్యాంగుడు కార్తీక్ కు చాకుంట ఎక్స్ రోడ్ వద్ద యాక్సిడెంట్ అయ్యి కాలు రెండు ప్లేసులలో విరిగింది. కరీంనగర్ లోని కార్తికేయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అపరేషను గురుంచి పెద్దమొత్తంలో డబ్బులు అవసరం అవుతాయని, దాతల నుండి విరాళాల రూపంలో సేకరించి మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా సహాయం అందించండి అని బాధిత బాధిత సన్నిహితులు కోరడంతో ట్రస్టు మరియూ మిగతా వాట్సప్ గ్రూపులలో పోస్టు చేయడంతో దాతలు స్పందించి 8914 రూపాయలు విరాళాల రూపంలో అందించగా ట్రస్టు ద్వారా కొంతకలిపి సోమవారం రోజున బాధిత వికలాంగునికి 10వేల రూపాయలు అందజేయ డం జరిగిందని మానవతా దృక్పథంతో విరాళాలు అందించిన దాతలకు ట్రస్టు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

**వేములవాడ నవంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వం పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయుడుగా చేస్తున్న ముకేష్ కు ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించిన ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ కు కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో (టీఎస్ మేస) తెలంగాణ స్టేట్ మైనారిటి ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ అద్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా విద్యవ్యాప్తి కి విశేష సేవలు అందించిన దివంగత నేత భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గొన్న మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది ఇందులో శాసన సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చి దిద్ద బడుతుందని అన్నారు. తల్లి తండ్రి తర్వాత గురువే పిల్లలకు దైవం లాంటి వ్యక్తి అని అన్నారు గురువు లేకుంటే సమాజం చీకటితో నిండిపోయి అజ్ఞాన అందకారం తో ముందుకు కదలలేని స్థితిలోకి మారిపోతుందని అన్నారు ఈ సమాజానికి ఉపాధ్యాయులే దిక్సూచి ఊపిరి అని అలాంటి ఊపిరిని సన్మానించు కోవడం మన పూర్వజన్మ సుకృతం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అద్యక్షులు మీసాల మల్లిక్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వంగ మహేదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణ షెడ్డు కూల్చివేత..




**జమ్మికుంట, నవంబర్ 12( మన వార్త ప్రతినిధి):**

అక్రమ నిర్మాణాలు చేపట్టిన షేడ్డును మున్సిపల్ అధికారులు తొలగించారు. మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించి రోడ్డు స్థలాన్ని అక్రమించుకున్నారని, దానిపై మున్సిపల్ అధికారులు పలుమార్లు చెప్పిన మాట వినకుండా గణపతి, దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలకు షెడ్ లను ఏర్పాటు చేసుకుని నవరాత్రులు ముగిసి రెండు నెలలు గడిచినప్పటికి షెడ్డును తొలగించకపోవడంతో కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు సదరు రేకుల షెడ్డు ను తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో ఏక్కడ ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించమని అన్నారు. అదేవిదంగా పట్టణంలో గృహ నిర్మాణాలు చేపట్టే వారు మున్సిపల్ అనుమతి తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**-మునిసివల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్...**

**జమ్మికుంట, నవంబర్ 12( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో నిర్మిస్తున్న సి సి రోడ్ పాట్చ్ వర్క్ పనులలో నాణ్యత ప్రణామాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ, నాణ్యత ప్రమాణాలు పాటించని పనులకు బిల్లులు చెల్లించే ప్రసక్తే లేదని మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ ఆయజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలోని పలు వార్డులలో నిర్మిస్తున్న వాటర్ క్యూరింగ్ నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తున్నారా లేదా అని పనులను మునిసిపల్ కమీషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఎఈ నరేష్, తదితరులు పాల్గొన్నారు .

# మన వార్త ముందే చెప్పింది.. నేడు నిజం అయింది..



**-వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం...**

**జమ్మికుంట, నవంబర్ 12( మన వార్త ప్రతినిధి):** రెండు సంవత్సరాల విరామం తర్వాత జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నియామకం అయింది. మార్కెట్ కమిటీ చైర్మన్ నియమితులను మన వార్త ముందే చెప్పింది. చెప్పినట్లు నేడు నిజం అయింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్ గా పుల్లూరి స్వప్న-సదానందం, వైస్ చైర్మన్ గా ఎర్రం సతీష్ రెడ్డి తోపాటు డైరెక్టర్లను నియమించారు. నూతన కమిటీని రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అభినందించారు. రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు.

# వేములవాడలో మీడియా సమావేశాల్లో నేతల మాటల తూటాలు



**వేములవాడ నవంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంప్రభుత్వ విప్ కామెంట్స్ మాజీ మంత్రి హరీష్ రావు రాజన్న దర్శనానికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. హరీష్ రావు దర్శనానికి వచ్చి వాళ్ళ మామ రాజన్న కు ఏటా 100 కోట్లు ఇయ్యకుండా మోసం చేసినందుకు రాజన్నను క్షమించమని అడుగుతారనుకున్నాను. మీ మామ రాజన్న తంతేలా మీద ఏటా 100 కోట్లు ఇస్తానని మోసం చేశారు. మేము హామీ కూడా ఇవ్వకుండానే మొన్నిటి బడ్జెట్లో రాజన్న ఆలయానికి 50 కోట్ల కేటాయించాం. గత పది సంవత్సరాల పరిపాలనలో మీరు చేసిన పాపాల వల్ల ప్రజలు మిమ్మల్ని గద్దె దించారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తేనే మీ మామ ముఖ్యమంత్రి అయ్యాడు ఆ విషయాన్ని గుర్తుంచుకో హరీష్ రావు. సబ్బండ వర్గాల వారు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే కేవలం మీ కుటుంబంలో నలుగురు మాత్రమే పదవులను అనుభవించారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని మీ మామ అప్పుల కుప్పగా మార్చారు. లిక్కర్ స్కాం, ఫార్ములా వన్ అన్ని స్కాంలే మూడుసార్లు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలకు మీ మామ ఎందుకు రాలేదు సమాధానం చెప్పు ఈరోజు హరీష్ రావు గురుకుల గురించి మాట్లాడితే నవ్వొస్తుంది. గురుకులాల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు గురుకులాల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచారు. అది గురుకులాల్లో విద్యార్థులపై మాకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఆనాడు మీ ప్రభుత్వ హయాంలో వడ్ల కొనుగోలులో కటింగ్ పేరుతో తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేశారు. 20 ఏళ్ల క్రితం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినది కాంగ్రెస్ పార్టీ మీరు రైతుల వడ్లు కొనమంటే ఢిల్లీలో ధర్నా చేశారు బిజెపి వారు ధర్నా చౌక్ లో ధర్నా చేశారు..

# జిల్లా కలెక్టర్ కు వినతిపత్రంతర్నికల్ గ్రామ జగిర్దార్ భూ బాధితులు



**నవంబర్ 12 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో 250ఎకరాల భూమిని 120 మంది రైతుల పోలాలను అన్యాయంగా కొంతమంది పెత్తందార్లు కబ్జాకు గురి చేస్తున్నారని, ఈరోజు తర్నికల్ గ్రామ రైతులు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ రైతులను వివరాలను అడిగి తెలుసుకొని ఎమ్మార్వో దగ్గర నుండి ఫైల్ తెప్పించుకొని రైతుల భూములను వివరించి రైతులకు న్యాయం జరిగే విధంగా చేస్తానని అనుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తర్నికల్ రైతులు కిరణ్ కుమార్ రెడ్డి,నబి రసూల్, బి శ్రీశైలం,అంజయ్య,వెంకటయ్య,దాసు,ఆంజనేయులు, వడ్డే మల్లయ్య. ఖదీర్. సక్రు నాయక్. రెడ్యా నాయక్. గంగపురం తిరుమలేష్. మల్లేష్. పగుడాల వంశీ. తిరుపతయ్య. జి సంతోష్. నరేష్. మహేష్ .అల్వాల్. బలరాం. యాదవ దాస్. మల్లయ్య. పర్వతాలు. కొంగళ్ళ మల్లేష్. గోపాల్ నాయక్. రాజు నాయక్. పాండు నాయక్. అంజయ్య. సాకలి తిరుపతయ్య. కృష్ణయ్య. దాసరి సత్యనారాయణ. రైతులకు మద్దతుగా గ్రామస్తులు సర్పంచ్ తాళ్ల పండు గౌడ్. గొడుగు భానుచందర్. మాజీ ఎంపిటిసి గోరేటి శ్రీనివాస్. ఎండి రుక్మద్దీన్. టి వెంకటయ్య గౌడ్. సురేష్ గౌడ్. మేరే శ్యాంసుందర్. కొంక అరవింద్ గౌడ్. భాస్కర్ గౌడ్. నరేందర్. భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి..



**-మద్దతు ధర రాక రైతులు తమ పంటను దళారులకు అమ్ముకుంటున్న గడ్డుకాలం..**

**-ప్రజలు ఏం కోల్పోయారో చెప్పేందుకు నేను రెడీ..**

**వేములవాడ నవంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడలో మాజీమంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్. దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజలు ఎంతో భక్తితో వేములవాడ రాజరాజేశ్వరస్వామిని కొలుస్తారని.. రాజన్న మీద ఓట్టు పెట్టి రేవంత్ మాట తప్పాడని బిఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. వేములవాడ రాజన్న దర్శనం అనంతరం మంగళవారం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీ నరసింహారావు నివాసంలో మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. పాలకుడే పాపం చేస్తే ఆ రాష్ట్రానికి అరిష్టం పడుతుంది.. ప్రజలకు శాపంగా మారుతుందని తెలిపారు. అందుకే రేవంత్ చేసిన పాపం ప్రజలకు శాపం కావద్దని వేములవాడ రాజన్నకు మొక్కుకున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం చేయాలని వేడుకున్నానని చెప్పారు. పంద్రాగస్టులోపు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని ఎన్నికల ముందు చెప్పి.. అధికారంలోకి వచ్చాక మాట తప్పారని హరీశ్‌రావు అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణం ఉన్న వాళు పై డబ్బు ఎందుకు కట్టాలి.. ఆ డబ్బు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తానన్న నిబంధన ఏంటని ప్రశ్నించారు. నువ్వు చేసిన తప్పునకు రైతులకు ఎందుకు శిక్ష వేస్తున్నావని నిలదీశారు. పాక్షికంగానే రుణమాఫీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 31 రకాల కారణాలు చెప్పి సగానికి పైగా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. తక్షణమే రుణమాఫీ చేసి, దేవుడి దగ్గర చెంపలు వేసుకోవాలని సూచించారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు.. ప్రత్యేక రాష్ట్రం లేదు.. నువ్వు సీఎం అయ్యేవాడికి కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ అన్న మాటల్లో తప్పేముందని నిలదీశారు. మీ పాలనలో ప్రజలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. ఈ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో చ్పెడానికి రెడీ.. ఏం పొందారో చెప్పడానికి నువ్వు సిద్ధమా అని సవాలు విసిరారు. అప్పులు, రైతుల సమస్యలు, ఆస్పత్రులు, తాగు నీరు, సాగు నీరు, కరెంటు, విద్య, వైద్యం.. ఇలా అన్ని అంశాల్లో చర్చ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని హరీశ్‌రావు తెలిపారు. కొవిడ్ సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. కానీ మీ పాలనలో ఇప్పటికీ రైతుబంధు పడటం లేదని అన్నారు. పోలీసులే తమ పోలీసులు కొట్టేలా చేశావని పేర్కొన్నారు. నేతన్నలు ఆత్మహత్యల పాలు చేస్తున్నావని..

# మద్యం తాగి వాహనాలు నడిపినచో కఠిన చర్యలు తప్పవు



**-ఇల్లంతకుంట ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్...**

**ఇల్లంతకుంట నవంబర్: 12 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్. ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేయగా గత వారం లో మద్యం తాగి పట్టుబడ్డ. 18 మందిని కోర్టు లో ప్రొడ్యూస్ చేశారు ఇద్దరికీ(2000). రెండు వెయిల రూపాయల చొప్పున, ఎనిమిది మందికి(1500)పదిహేను వందల రూపాయల చొప్పున,మరో ఎనిమిది మందికి(1000)వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు రోడ్డుపై నడుపుతున్న వాహనాలకు ప్రతి ఒక్కరూ సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలని అలాగే హెల్మెట్ కూడా తప్పకుండా ధరించాలని అనుకోని ప్రమాదం ఎదురైతే హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదం నుండి కొంతమేర ఉపశమనం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన..




**జమ్మికుంట, నవంబర్ 12( మన వార్త):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై,ఉద్యోగులపై విచక్షణ రహితంగా చేసిన దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు,కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దాడికి పాల్పడినవారిపై దానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఉద్యోగులకు,అధికారులకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ శంకర్, నదిమ్,సిబ్బంది పాల్గొన్నారు.